ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -129 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 26 ఆగస్టు 2026

## తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

రూ.840.41 కోట్లతో విస్తరణకు కేంద్రం ఆమోదం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి


2లో

## ఉచిత పథకాలకు తాను వ్యతిరేకం

- వాటితో ఆర్థికంగా తీరని నష్టం
- విద్యా వైద్యంలనే ఉచితంగా ఇవ్వాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు


2లో



## 30 ఏళ్ల నాటి నిర్ణయం ఫలించింది

- వెలిగొండ పూర్తి చేయడంపై ఎక్స్‌లో చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** వెలిగొండ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశం ప్రాంత రూపురేఖలు మారనున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 30 ఏళ్ల క్రితం తాను తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ 'ఎక్స్' వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఎన్నో అవాంతరాలు,

మిగతా2లో...

## పునరుత్పాదక ఇంధన రంగంలో ముందుంటాం

● ఎపిలో సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ● హులికెరలో సుజ్లాన్ విండ్ పవర్‌కు శంకుస్థాపన

● పవన్ విద్యుత్‌లో పలువురికి ఉద్యోగావకాశాలు: లోకేశ్ వెల్లడి







**అనంతపురం,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లాలో సుజ్లాన్ గ్రూప్ చేపడుతున్న ప్రాజెక్టుల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా2లో...



## శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య

నెలరోజులుగా సత్రంలోనే ఉండడంపై అనుమానాలు

దర్యాప్తు చేపట్టిన స్థానిక పోలీసులు

**నంద్యాల,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):**శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం

మిగతా2లో...

## స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

● నియోజకవర్గాన్ని వదిలి బయటకు వెళ్లరాదు ● ఎన్నికల్లో గెలుపు వైసిపికే అత్యంత ముఖ్యం ● అధికార దుర్వినియోగం జరగకుండా అడ్డుకోవాలి

● పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికలపై జగన్ దిశానిర్దేశం


2లో

## ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్ట్‌లు

● మాదక ద్రవ్యాలు వినియోగించకుండా ఆంక్షలు

● టెస్ట్ వ్యవహారాలను పరిశీలిస్తున్న డిజిసి

● కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులు నిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. పైలట్లు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అరికట్టేందుకు, భవిష్యత్తులో కఠినమైన నిబంధనలు తెచ్చేందుకు డీజీసీఏ ప్రస్తుతం విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే

మిగతా2లో...

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి

మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):**అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు.

మిగతా2లో...



## ఎపిలో జూడాల సమ్మె విరమణ

హైకోర్టుకు వివరించిన జూనియర్లు

జూడాలకు న్యాయం చేస్తామన్న మంత్రి సత్యకుమార్

**అమరావతి,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ వైద్యులు సమ్మెను విరమించారు. ఈ విషయాన్ని జూడాలు.. హైకోర్టుకు నివేదించారు. తమ డిమాండ్లను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు హైకోర్టును అభ్యర్థించారు.

మిగతా2లో...

## వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి



**హైదరాబాద్:ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందు పరిచి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశామని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పష్టం చేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల

మిగతా2లో...

# పునరుత్పాదక ఇంధన రంగంలో ముందుంటాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. రాష్ట్రంలో అదనంగా 1.3 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి సుజ్లాన్ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందని నారా లోకేష్ వెల్లడించారు. ఉరుకొండ వద్ద ఉన్న బ్లేడ్ల తయారీ యూనిట్ విస్తరణతో పాటు కొత్త ప్రాజెక్టుల ద్వారా దాదాపు 4,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. 2016లో ప్రారంభమైన అనంతపురం సుజ్లాన్ ప్లాంట్ ద్వారా ఇప్పటికే సుమారు 2,000 మందికి ఉపాధి లభించిందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో దాదాపు 70 శాతం మంది స్థానిక యువత ఉండటం సంతోషకరమన్నారు. స్థానిక ఐటీఐలను దత్తత తీసుకుని శిక్షణ అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. సుజ్లాన్ సంస్థ వర్క్‌ఫోర్స్‌లో 40 శాతం మంది మహిళలు ఉండటం అభినందనీయమని నారా లోకేష్ అన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పెరగడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని తెలిపారు. పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులతో నెలవారీ సమావేశాలు నిర్వహించి పరిశ్రమలకు ఎదురయ్యే సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక అడ్వైజరీ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. పెట్టుబడులు ఆలస్యం కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగానికి అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారా లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తిరుపతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కణెళికల్లు మండలం హులికెరలో సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్ట్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. అలాగే సుజ్లాన్ 144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను ప్రారంభిం చారు. అనంతపురం జిల్లాలో సుజ్లాన్ సంస్థ రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ నున్నట్లు సుజ్లాన్ సంస్థ ప్రకటించింది. రాష్ట్రంలో సుజ్లాన్ ఇప్పటికే కీలక పవన్ విద్యుత్ సంస్థగా ఎదిగింది. ఏపీలో ఈ సంస్థకు 1700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యం ఉంది. ఇది 2030 నాటికి అదనంగా 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని సుజ్లాన్ ప్రణాళికలు రూపొందించింది. నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకునేందుకు ఈ సంస్థ ముందుకు సాగుతోంది.

# శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వడ్డెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

# స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

**అమరావతి,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని జగన్ సూచించారు. ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన ఎన్నికలని అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి ఒత్తిళ్లు, దౌర్జన్యాలు ఎదురైనా నాయకుడు తమ వెంట ఉన్నాడనే భరోసా కార్యకర్తలకు కల్పించాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు..ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మేయర్ వంటి కీలక పదవులకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ నేతలకు సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని జగన్ హెచ్చరించారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలు జరిగేందుకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి కో-ఆర్డినేటర్లు పార్టీ అభ్యర్థులుగా ఉండరని తెలిపారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులను ఎక్కడెక్కడ నిలబెట్టారు, వారికి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంత బలంగా మద్దతిచ్చారనే అంశాలపై నివేదికలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో భావోద్వేగాలు, వ్యక్తిగత ఈగోలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఒక్కో ఓటు కూడా కీలకమని, తొమ్మిది ఓట్లతో గెలిచిన సందర్భాలు, తొమ్మిది ఓట్లతో ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 'గెలుపే ముఖ్యం.. గెలుపు కోసం ఈగోలను పక్కన పెట్టాలి' అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి, సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని జగన్ సూచించారు. రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా వైఎస్సార్‌సీపీ పాలన, కూటమి పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు.పోలీసు అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేయకుండా న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగన్ కోరారు. కార్యకర్తలను వేధించే లేదా అన్యాయం చేసే అధికారుల వివరాలను నమోదు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తటస్థంగా వ్యవహరించాలని కోరారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్ట్‌లు

(మొదటి పేజీ తరువాయి)

నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుం టామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-ఢిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లా ండ్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే.

ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్-కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ప్రస్తుతం పైలట్ నెట్‌వర్క్‌లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్‌గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్‌కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్‌గా పరీక్ష నిర్వహించాలనే ప్రతిపా దనను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. విమాన ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమైనదని చెప్పారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు.

గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు.

నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

**న్యూఢిల్లీ,మన జనప్రగతి, ఆగస్టు 25:** తెలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి 365బీబీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుట్టాయగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ- కొవ్వూరు సెక్షన్ల మధ్య 45.09 కిలోమీటర్లతో రహదారి ఉన్నతీకరణ కోసం రూ.840.41 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 45 కిలోమీటర్ల 2 లేన్ల జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లు నిర్మించనున్నట్లు గడ్కర్ తెలిపారు. ఈ రహదారి ఉన్నతీకరణతో పోలవరం ప్రాజెక్ట్, పరిసర గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పొగాకు, చెరకు, ఫామాయిల్ తోటలతో నిండి ఉంటుందని.. ఈ హైవే అభివృద్ధితో మౌలిక సదుపాయాలు మెరుగు అవుతాయన్నారు. పంటల రవాణా వేగంగా, సురక్షితంగా జరుగుతుందని చెప్పారు. పంట పొలాల నుంచి మార్కెట్‌కు అనుసంధానం పెరుగుతుందని, స్థానికంగా జీవనోపాధి మెరుగవుతుందని గడ్కరీ పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

# ఉచిత పథకాలకు తాను వ్యతిరేకం

**నెల్లూరు,ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** మరోసారి ఉచిత పథకాలపై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పేశారు వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. నెల్లూరు జిల్లా వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత పథకాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఉదయగిరి ప్రాంత ప్రజలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వెంకయ్య నాయుడు గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత ప్రజలే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయి వరకు తీసుకెళ్లారని అన్నారు. తన ఎదుగుదలలో ఈ ప్రాంత ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇక, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పథకాలకు తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల వల్ల ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అయినా, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలైనా ఉచిత పథకాలను నిలిపివేయాలని అభిప్రాయపడ్డారు. కానీ, ప్రజలకు ఉచితంగా అందించాల్సింది విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలని వెంకయ్య నాయుడు అన్నారు. పేదలకు మాత్రమే అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని వెంకయ్య నాయుడు అన్నారు. దేశ ఆర్థిక, మౌలిక రంగాల్లో పురోగతి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు..

# 30 ఏళ్ల నాటి నిర్ణయం ఫలించింది

(మొదటి పేజీ తరువాయి)

సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని చెప్పారు. 1996 మార్చి 5న వెలిగొండకు శంకుస్థాపన చేసిన తానే.. మూడు దశాబ్దాల తర్వాత ఈనెల 31న ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్లు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు శంకుస్థాపన నాటి ఫోటోను ఆయన షేర్ చేశారు. వెలిగొండ ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలాది మందికి తాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ నెల 31న 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నాం. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చాం. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టుతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎపిలో జూడాల సమ్మె విరమణ

(మొదటి పేజీ తరువాయి)

జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జూడాలు సమ్మె విరమిస్తున్నట్లు న్యాయస్థానానికి తెలియజేశారు. అదే సమయంలో తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోర్టును కోరారు. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించే అంశంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దీంతో ఏపీలో జూనియర్ వైద్యుల సమ్మెకు ప్రస్తుతానికి తెరపడినట్లైంది. ఇదిలావుంటే జూనియర్ డాక్టర్ల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. జూడాల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. చర్చల ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జూడాల స్టైఫండ్ పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. హైకోర్టు సూచనల మేరకు ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండ్యన్ ఆధ్వర్యంలో ఈ కమిటీ పని చేస్తుందని వివరించారు. ఒకటి, రెండు రోజుల్లో జూడా ప్రతినిధులతో ఈ కమిటీ సమావేశం అవుతుందన్నారు. అయితే తెలంగాణలో స్టైఫండ్ అధికంగానే ఉందని.. ఇతర దక్షిణాది రాష్ట్రాల స్టైఫండ్‌లతో కూడా పోల్చి ఓ నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అయితే రిటైర్మెంట్ వయసు పెంపుపై తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. జూడాల అభ్యంతరాల నేపథ్యంలో రిటైర్మెంట్ అంశంపై పునఃపరిశీలన చేస్తామని చెప్పారు. నాన్ క్లినికల్ పోస్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ నియామకాలపైనా కూడా సమీక్ష చేస్తామని ప్రకటించారు. ఎన్ఎంసీ మార్గదర్శకాల మేరకే నోటిఫికేషన్లు జారీ చేశామని మంత్రి సత్యకుమార్ వివరించారు. రాష్ట్రంలో 9,500 మంది జూడాలు కీలక వైద్య సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. సమ్మె విరమించిన జూడాలకు ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

# పవన విద్యుత్‌కు భారీ పెట్టుబడులు

**సుజ్లాన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన నారా లోకేశ్**

**రూ.10 వేల కోట్లతో 1,325 మెగావాట్ల ప్రాజెక్టులు**

**4 వేల మందికి ఉపాధి అవకాశాలు**

**సుజ్లాన్ రాకతో ఏపీ రెన్యువబుల్ ఎనర్జీకి కొత్త ఊపు: మంత్రి నారా లోకేష్**





**రిపబ్లిక్ ప్రత్యేక కథనం రాయదుర్గం/అనంతపురం**
పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెరలో మంగళవారం సుజ్లాన్ సంస్థ చేపట్టనున్న 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. సుమారు రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఈ ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి తెలిపారు. ఇదే కార్యక్రమంలో సుజ్లాన్ ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను ఆయన ప్రారంభించారు.

### ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను ప్రారంభం

హులికెరకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు సుజ్లాన్ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను ప్రారంభించారు. ప్రాజెక్టులకు సంబంధించిన ఏవీని వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలోని సుజ్లాన్ బ్లేడ్ స్టాక్‌యార్డును మంత్రి సందర్శించి సంస్థ ప్రతినిధుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. విండ్ టర్బైన్‌పై సంతకం చేశారు.

### ఏడాదికి 1,260 మెగావాట్ల తయారీ సామర్థ్యం

ఈ సందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ సుజ్లాన్ ప్రాజెక్టుతో ఏపీ నూతన పారిశ్రామిక అధ్యాయానికి నాంది పడిందన్నారు. సుజ్లాన్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని, సంస్థ తొలినాళ్లలోనే రాష్ట్రానికి వచ్చి తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి బలమైన విండ్ ఎనర్జీ ఎకోసిస్టమ్‌ను నిర్మించిందని చెప్పారు. స్వచ్ఛ ఇంధనం ప్రపంచ ప్రాధాన్యంగా మారకముందే పునరుత్పాదక ఇంధనంపై నమ్మకంతో పనిచేసిన దివంగత తులసి తంతిని ఈ సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు. భారతదేశ ఆర్థిక స్వావలంబనకు ఇంధన స్వావలంబన ఎంతో అవసరమన్న ఆయన ఆలోచనకు అనంతపురంలోనే బలమైన పునాది పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అనంతపురంలోని సుజ్లాన్ యూనిట్‌కు ఏడాదికి సుమారు 1,260 మెగావాట్ల తయారీ సామర్థ్యం ఉందని, ప్రత్యక్షంగా సుమారు 1,200 మందికి ఉపాధి కల్పిస్తోందని చెప్పారు. వారిలో 70 శాతానికి పైగా స్థానికులేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుజ్లాన్ ఇప్పటికే 2 వేలకు పైగా గ్రీన్ ఉద్యోగాలను సృష్టించిందని తెలిపారు. పెట్టుబడులు రావడం, తయారీ రంగం అభివృద్ధి చెందడం, నైపుణ్యాలు పెరగడం, స్థానిక యువతకు సొంత జిల్లాలోనే ఉద్యోగాలు లభించడం శుభ పరిణామాలే అన్నారు.

### నిల్వ వ్యవస్థలను సమన్వయం చేయాల్సి ఉంది

తాజాగా చేపట్టిన ప్రాజెక్టులు 1,325 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని తీసుకురానున్నాయని, సుమారు రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో 4 వేలకుపైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు కల్పించనున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుజ్లాన్‌కు ఇప్పటికే సుమారు 1,600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉందని, మరో 2,700 మెగావాట్లు అభివృద్ధి, నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. అనంతపురం ప్రాంతంలోనే సుమారు 1,300 మెగావాట్ల కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి దశలో ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో సౌర, పవన విద్యుత్‌తోపాటు నిల్వ సాంకేతికతలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పగటి సమయంలో సౌర విద్యుత్ అందుబాటులో ఉన్నప్పటికీ రాత్రి వేళ విద్యుత్ అవసరం కొనసాగుతుందని, పరిశ్రమలు, ఆసుపత్రులు, డేటా సెంటర్లు నిరంతరం పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. అందువల్ల సౌర, పవన విద్యుత్, నిల్వ వ్యవస్థలను సమన్వయం చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో 6.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తున్నామని, వాటి అవసరాలకు అనుగుణంగా సుమారు 25 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన అవకాశాన్ని సృష్టించవచ్చని తెలిపారు.

### ఏఐ ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ అందించే దిశగా

రాష్ట్రంలో 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేష్ వెల్లడించారు. క్లీన్ ఎనర్జీని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాగా మార్చడంతోపాటు గ్రీన్ డేటా సెంటర్ల ద్వారా భవిష్యత్తు ఏఐ ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం, ఓడరేవులు, పారిశ్రామిక భూములు, మెరుగైన రవాణా సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు రాష్ట్రానికి ఉన్నాయని, వీటన్నింటినీ సమన్వయం చేసే విధానాలను ప్రభుత్వం రూపొందిస్తోందన్నారు. పూర్తిస్థాయి పారిశ్రామిక ఎకోసిస్టమ్ నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంధనం, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, రసాయనాలు, ఫిషరీస్, ఆక్వాకల్చర్, తయారీ తదితర రంగాల్లో 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక కంపెనీని తీసుకురావడం కాకుండా దాని చుట్టూ సరఫరాదారులు, అనుబంధ పరిశ్రమలు, సేవా రంగాలు, ఉద్యోగ అవకాశాలతో పూర్తి ఎకోసిస్టమ్‌ను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సుజ్లాన్ రెన్యువబుల్ ఎనర్జీకి చిరునామా

యువతకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి తెలిపారు. ఏపీ ప్రభుత్వం, సుజ్లాన్ భాగస్వామ్యంతో 12 వేల మంది యువతకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉద్యోగాల కోసం శిక్షణ అందిస్తున్నామని, ఇందులో 25 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఉరవకొండ, విజయవాడలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా పునరుత్పాదక ఇంధన రంగానికి అవసరమైన ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో పరిశ్రమలు నైపుణ్యం కలిగిన ప్రాంతాలకే వచ్చే పరిస్థితి ఉంటుందని, అందుకే యువతను ఇప్పటి నుంచే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతపురం జిల్లా ఇక కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యువబుల్ ఎనర్జీకి చిరునామాగా మారుతోందని లోకేష్ అన్నారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం యువత ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని, ఇప్పుడు ఇతర ప్రాంతాల నుంచి ఉద్యోగాల కోసం అనంతపురానికి వచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అయితే, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవడం యువత బాధ్యత అని అన్నారు.

### యువత పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధి వేగవంతం

ప్రభుత్వం, పరిశ్రమలు, యువత సమన్వయంతో పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధి వేగవంతమవుతుందని లోకేష్ పేర్కొన్నారు. సుజ్లాన్ సంస్థ పెట్టుబడులు, సాంకేతికతను తీసుకువస్తే, రాష్ట్ర యువత ప్రతిభ, నైపుణ్యాలను అందిస్తుందని, ఈ రెండింటి కలయికతో కొత్త పారిశ్రామిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ రోజు కేవలం పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూమిపూజ చేయడం మాత్రమే కాదని, ఇంధనం, తయారీ, సాంకేతికత, నైపుణ్యం ఆధారంగా కొత్త పారిశ్రామిక ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ చైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్లు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కమలాకర బాబు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు





# ఏ కష్టం వచ్చినా జర్నలిస్టులకు వెన్నంటి ఉంటా

**నూతన అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు**

**ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడుగా**

**రేపటి రామాంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక**

**సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా**

**ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షుడిగా బి.మధుసూదన్‌రెడ్డి**

**కోశాధికారిగా సంఘాల సుదర్శన రెడ్డి (ఎన్ టీవీ)**

**నూతన కమిటీల ఎంపిక ఏకగ్రీవం**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):**
ఏ కష్టం వచ్చినా జర్నలిస్టులకు వెన్నంటి ఉంటానని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజేఎఫ్) నూతన జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపిడబ్ల్యూజేఎఫ్ అనంతపురం జిల్లా నూతన కమిటీ పనిచేస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం అనంతపురంలోని మెడికల్ కళాశాలలోని ఐఎంఏ హాల్లో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) జిల్లా కమిటీల ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో రెండు సంఘాల కమిటీలను జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షుడిగా బి.మధుసూదన్‌రెడ్డి ని ఎన్నుకున్నారు.



**భారీగా ర్యాలీ .. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి**
ఎన్నికల కార్యక్రమానికి ముందు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీగా ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఐఎంఏ హాల్‌కు చేరుకుని ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాయలసీమ ఇన్‌చార్జి జయరాజ్, అబ్జర్వర్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా సీనియర్ జర్నలిస్టు తలారి రామాంజనేయులు, సహాయ ఎన్నికల అధికారిగా ప్రతిమ వ్యవహరించారు.

**రెండు కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక**
ముందుగా ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ నూతన జిల్లా కమిటీల ఎంపికకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు. అన్ని స్థానాలకు ఒకరి కంటే ఎక్కువ మంది పోటీ చేయకుండా జర్నలిస్టులు ఏకాభిప్రాయానికి రావడంతో రెండు కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఐ న్యూస్ బ్యూరో సీనియర్ జర్నలిస్టు రేపటి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ప్రజాశక్తికి చెందిన టి.శివప్రకాశ్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎన్‌టీవీకి చెందిన సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు.

**పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ విధానం అమలు**
ఈ సందర్భంగా రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఇకపై మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ విధానం అమలవుతోందని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతోపాటు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నిజాయితీగా వార్తలు రాస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేదు**
జర్నలిస్టులు తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు సానుభూతి వ్యక్తం చేస్తున్నారని, తమకు సానుభూతి కాదని సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని అన్నారు. నిజాయితీగా వార్తలు రాస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన కమిటీతో కలిసి జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు.

**నూతన కమిటీల ఎన్నికపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం**
ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షుడిగా ఎంఏవై టీవీకి చెందిన బి.మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా 6టీవీకి చెందిన ఆర్.కె.సూర్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీల ఎన్నికపై జిల్లాలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

**ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ వివరాలు ఇలా**
గౌరవ అధ్యక్షుడు తలారి రామాంజనేయులు, అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు ఐ న్యూస్, ప్రధాన కార్యదర్శి టి.శివప్రకాశ్ ప్రజాశక్తి, కోశాధికారి సుదర్శన్‌రెడ్డి ఎన్‌టీవీ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశులు (అనంత జనశక్తి), వై.కన్న (వార్త), పి.హరిప్రసాద్ (అనంత పోరు)
ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులు కే.రవీంద్రనాథ్ (ఐ న్యూస్),





కే.సతీష్‌బాబు (వార్త), ఎస్.గోవింద్‌రెడ్డి (నేటి వార్త). ప్రచార కార్యదర్శి కె.అమర్ బ్రహ్మచారి (ఫ్రీలాన్సర్). కార్యవర్గ సభ్యులు బి.షేర్ఖాన్ (ప్రజాశక్తి), కే.భాస్కర్ (అనంత సూర్య), డి.తిమ్మప్ప (సూర్య), వై.కుల్లాయప్ప (మనం), కె.సి.తిమ్మప్ప (ప్రజాశక్తి), జి.రామాంజనరెడ్డి (వైఎస్సార్ టీవీ), ఎన్.అస్లంబాష (6టీవీ), కే.శరత్‌కుమార్ (ఏపీ టుడే) ఎన్నికయ్యారు. నూతన కమిటీలో ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు ను జర్నలిస్టులో ప్రత్యేకంగా గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం ఉత్సాహ వాతావరణంలో కొనసాగింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషిచేసి వారికి అండగా నిలవాలని పలువురు కోరారు.

# యల్లనూరు ఎంపీడీఓ కరుణ సాగర్ మృతి

**అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూత**

**మరో ఏడాదిలో పదవీ విరమణ**



**శింగనమల/యల్లనూరు, ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):**
యల్లనూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కరుణ సాగర్ (61) మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతితో యల్లనూరు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగ వర్గాల్లో విషాదం నెలకొంది.
కర్నూలు జిల్లాకు చెందిన కరుణ సాగర్ ఉద్యోగోన్నతిపై ఎంపీడీఓగా అనంతపురం జిల్లాకు వచ్చారు. అనంతరం యల్లనూరు ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. విధుల్లో క్రమశిక్షణతో పనిచేస్తూ అధికారులతో, సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగించారు. మరో ఏడాదిలో పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆకస్మికంగా మృతి చెందడం ఉద్యోగ వర్గాలను కలచివేసింది. కరుణ సాగర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.
కరుణ సాగర్ ఆకస్మిక మృతిపై ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సీఈఓ విజయలక్ష్మి, డ్వామా విజిలెన్స్ జిల్లా అధికారి జల్లా శ్రీనివాసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్రమశిక్షణ గల మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణ సాగర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



## మాల మహానాడు అధ్యక్షులు కే. అంజనయ్య నాల్గవ వర్ధంతి



**చిప్పగిరి, ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్ )**చిప్పగిరి గ్రామానికి చెందిన కీర్తిశేషులు టీడీపీ సీనియర్ నాయకుడు, మాల మహానాడు ఆలూరు తాలూకా గౌరవాధ్యక్షులు కే. అంజనయ్య నాలుగో వర్ధంతిని కుటుంబ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కే. చిరంజీవి ప్రత్యేక పూజలు నిర్వహించి తండ్రి ఆశీస్సులు తీసుకున్నారు. అంజనయ్య భౌతికంగా తమ మధ్య లేకపోయినా, ఆయన చేసిన సేవలు, మంచి పనులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని కుటుంబ సభ్యులు, అభిమానులు కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులు అర్పించారు. అంజనయ్య ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

### సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి

## లక్ష రూపాయలు విరాళం



**పాణ్యం ప్రతినిధి ఆగస్టు 25,( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** స్థానిక పాణ్యం మండలంలోని వెలిసినటువంటి కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి లక్ష ఇచ్చినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు. కర్నూలు పట్టణానికి చెందినటువంటి డాక్టర్ అమర్నాథరెడ్డి, ధర్మ పతి స్వాతి దేవనకొండల కుమారుడు పవన్ తేజ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, స్వామివారు తమ ఇంటి వేల్పు కావడంతో లక్ష రూపాయల చెక్కులు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చి ఉన్నారు, ఆలయ అధికారులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, ప్రధానార్చకులు సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి ట్రైనింగ్ పూర్తి

### పాల్గొన్న సీ డీ పీ ఓ తేజేశ్వరి



**ఆళ్లగడ్డ ఆగస్టు 25 రిపబ్లిక్ న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణం లోని ఎద్దుల పాపమ్మ పెద్దమద్దిలేటిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ డీ పీ ఓ తేజేశ్వరి మాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీ, రూరల్ పరిధి లోని 82 మంది అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120డేస్ ట్రేనింగ్ వై పి పి ఎం జూనియర్ కాలేజీ లో నిర్వహించమని 11-8-26నుండి 13-8-26వరకు మూడురోజులు, 22-8-26నుండి 25-8-26 వరకు 6రోజుల పాటు జ్ఞానజ్యోతి 120డేస్ రిఫ్రెషర్ ట్రేనింగ్ జరిపామని గత రెండు సంవత్సరాలనుండి ఈ జ్ఞానజ్యోతి ట్రేనింగ్ జరుపుతున్నామని ఇపుడు మూడవ సంవత్సరశీ రిఫ్రెషర్ ట్రేనింగ్ 6 రోజులు జరిపామని ఫ్రీ స్కూల్, నవ చేతన, ఆధార్ శీల పిల్లల్లో గుర్తించే. అంగవైకల్యాలు మొదలగు వాటిపై 6రోజులు ట్రైనింగ్ ఇచ్చామని సి డి పి ఓ తేజేశ్వరి తెలిపారు ఈ ట్రేనింగ్ కార్యక్రమం లో అర్బన్ సూపర్ వైజర్ దస్తగిరమ్మ, రూరల్ సూపర్ వైజర్ పార్వతి, ఉపాధ్యాయులు చెన్నయ్య, పాల్గొన్నారు.

## గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సమన్వయ సమావేశం







**ఆళ్లగడ్డ ఆగష్టు 25 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ పట్టణం లోని గణేష్ ఉత్సవ కేంద్ర సమితి ఆళ్లగడ్డ వారు సోమవారం సాయంకాలం 6 గంటలకు శ్రీ ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి మండపంలోగణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడమైనది, గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు ౦ఎ౩ వేణుగోపాల్, అధ్యక్షులు శ్రీ ఆవుల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది 30 మండపాల నిర్వహకులు పాల్గొని పలు విషయాలు చర్చించారు శ్రీనివాసరెడ్డి,Tv నారాయణ, గ్యాస్ పుల్లయ్య,మురళీధర్ గౌడ్, గణేషు, Lic కృష్ణారెడ్డి, చంద్ర సేన, గంగన్న, సురేష్, నరసింహారావు,ముని, రామకృష్ణ,తిరుపాల్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర సాంస్కృతిక శాఖకు రూ.500 కోట్లు కేటాయించాలి

### పేద కళాకారులను ఆదుకోవాలి.. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**

రాష్ట్ర సాంస్కృతిక శాఖకు ప్రతి సంవత్సరం రూ.500 కోట్లు కేటాయించి పేద కళాకారులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు కలెక్టరేట్ ఎదుట వివిధ కళారూపాలతో ధర్నా నిర్వహించారు. ఏపీ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పి. రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కళాకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పొరుగు రాష్ట్రాల్లో కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ సాంస్కృతిక సారథి వంటి వ్యవస్థను ఏర్పాటు చేసి కళాకారులకు అండగా నిలవాలని కోరారు. సాంస్కృతిక రంగ అభివృద్ధికి ప్రతి సంవత్సరం రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రుల తొలి రాజధాని కర్నూలు జిల్లాలో కళాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో కళాక్షేత్రం లేకపోవడం బాధాకరమన్నారు. రాయలసీమ జిల్లాలు ఉగ్గుకథలు, జానపద కళలకు పెట్టింది పేరని, గతంలో కళాకారులను ఆదరించిన పరిస్థితులు ఉండేవని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో దైనందిన జీవితంలో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కళలు, కళాకారుల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు చెప్పే మాటలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుకు నోచుకోవడం లేదని నాగరాజు విమర్శించారు. ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, ప్రతి సంవత్సరం నంది నాటకోత్సవాలు నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్దిష్ట వార్షిక క్యాలెండర్ రూపొందించాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా పేద కళాకారులను గుర్తించి నెలకు రూ.10 వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలని, ప్రతి కళాకారుడికి మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఉగాది పురస్కారాల ఎంపికలో పారదర్శకత, నిజాయితీ పాటించాలని కోరారు.

కళాకారుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆట, పాట, మాటల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాగరాజు హెచ్చరించారు.

ధర్నాకు ప్రముఖ కళాకారుడు, నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా, జానపద కళాకారిణి మంజుల సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, నాయకులు డప్పు మాణిక్యం, బద్రి, పెద్దమల్లి, అశోక్, జకరయ్య, మధు, సుంకన్న, కళాఖర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోలాటం కళాకారిణులు మునెమ్మ, వరలక్ష్మి, జ్యోతిబాయి, లక్ష్మి, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసులు, బీసన్న, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, డ్రమ్స్ కళాకారులు శివ, నాగరాజు తదితరులు జానపదాలు, విప్లవ గేయాలు ఆలపిస్తూ నిరసన తెలిపారు.

అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ సి-సెక్షన్ సూపరింటెండెంట్ ఇంద్రకు అందజేశారు.

## జమ్మిచెట్టు-అరుగు నిర్మాంచుటకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని తహసిల్దార్ జి.సుభద్రమ్మ కు వినతి పత్రం అంద జేసిన బిజెపి నాయకులు





**పాములపాడు ఆగస్టు-25 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో జమ్మిచెట్టు అరుగు నిర్మించుటకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్, బిజెపి మండల ప్రధాన కార్యదరి ప్రవీణ్ కుమార్, గ్రామ ప్రజలతో కలిసి తహశీల్దార్ జీ.సుబద్రమ్మకు వినతి పత్రం అందజేశారు. పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో పురాతనంగా ఉన్న జమ్మిచెట్టును, దాని అరుగును 340 సి నేషనల్ హైవే కొరకు తొలగించబడింది. హిందూ సంప్రదాయం ప్రకారం 'దసరా " పండుగ రోజున గ్రామ పెద్దలు, ప్రజలు, పిల్లలు, మహిళలు సంప్రదాయం ప్రకారం మేళతాళాలతో సందరి చేస్తు కుంటూ జిమ్మిచెట్టు వద్దకు వెళ్ళి చెట్టుకు పూజలు చేసి, జమ్మి చెట్టు చుట్టు ప్రదక్షిణలు చేసి జమ్మిపతర తీసుకొని గ్రామంలో ఉన్న గురువులు, పెద్దలు, తల్లి దంత్రులకు, దేవాలయాలకు వెళ్ళి ఆకులతో దీవించుకుంటారన్నారు. అలాగే దేవాలయాలకు కూడా తిరిగి మొక్కు కుంటారనీ తెలిపారు. అలాంటి పవిత్రమైన జమ్మిచెట్టు అరుగు నిర్మించుకోవడానికి రుద్రవరం గ్రామంలో ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ తహసిల్దార్ జి.సుభద్రమ్మకు గ్రామ ప్రజలతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విలతిని స్పందించిన తహసిల్దార్ జి.సుభద్రమ్మ మా విఆర్ఓ ద్వారా స్థలాన్ని పరిశీలన చేసి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ భారతీయ జనతా పార్టీ నాయకులు సూర్యం, వెంకటేశ్వర్లు, మురళీమోహన్, షాలు, గ్రామ ప్రజలు శివ, ప్రసాద్, వేణుగోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై చెత్త వేస్తే జరిమానా

**నగర స్వచ్ఛతకు సహకరించని వాణిజ్య దుకాణదారులపై చర్యలు**

**పద్ధతి మార్చుకోకపోతే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి దుకాణాల సీజ్**

**నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**

నగర రహదారులపై చెత్త వేస్తూ నగర స్వచ్ఛతకు విఘాతం కలిగించే వారిపై ఉదాసీన వైఖరి తగదని నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. వాణిజ్య దుకాణదారులు తప్పనిసరిగా షాపుల ఎదుట డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకుని చెత్తను రహదారులపై వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిని ఆదేశించారు. ఎన్ఆర్ పేట, గాంధీనగర్, 5 రహదారుల కూడలి, రివర్‌వ్యూ కాలనీ, రాజ్ విహార్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎన్ఆర్ పేటలో పలువురు దుకాణదారులు షాపుల ఎదుట డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకపోవడంతో పాటు రహదారులపైనే చెత్త వేస్తుండటంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.

నగర స్వచ్ఛతకు సహకరించని దుకాణదారులను గుర్తించి ముందుగా హెచ్చరించాలని, అయినప్పటికీ పద్ధతి మార్చుకోకపోతే జరిమానా విధించాలని ఆదేశించారు. నిబంధనలు పదేపదే ఉల్లంఘించే వారిపై ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి, దుకాణాన్ని సీజ్ చేసే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

అనంతరం రాజ్ విహార్ దర్గా ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. బుధవారం జరగనున్న మిలాద్ ఉన్ నబీ వేడుకలను దృష్టిలో ఉంచుకుని ప్రాంతంలో పారిశుద్ధ్య ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, భక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వేసిన పంటలకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్



**చిప్పగిరి, ఆగస్టు, 25,( రిపబ్లిక్ న్యూస్)** ప్రస్తుతం వర్షాలు లేక ఎండ తీవ్రత పెరగడంతో ఎండిపోవడానికి దగ్గరగా ఉన్న పంటలు రైతు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు, మాట్లాడుతూ పంటలు పూర్తిగా ఎండిపోకుండా అవసరమైనంత మేరకు వేర్లకు నీటిని అందిస్తూ జీవనాధార నీటిపారుదల చేయాలని, అదేవిధంగా పంటలకు ద్రవ జీవామృతం పిచికారి చేయాలని, 10 లీటర్ల నీటికి ఒక లీటర్ ధ్రువ జీవామృతం కలిపి పంటలపై స్ప్రే చేయాలని, అలాగే పంటలలో ఒక శాతం పోలియర్ స్ప్రే చేయాలని, ఇందుకోసం పొటాషియం నైట్రేట్ను ఒక లీటర్ నీటిలో 10 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని, ఈ చర్ల తో పంటలు కొంతవరకు ఎండ తీవ్రతను తట్టుకునే నిలబడే అవకాశం ఉంటుందని, అదేవిధంగా పంటలలో ఉన్న కలుపు మొక్కలను తొలగించి కలుపు మొక్కలను తొలగించడం ద్వారా పంటలకు అందుబాటులో ఉన్న నీరు పోషకాలు వృధా కాకుండా కాపాడుకోవచ్చని, మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు.

# రిజిస్ట్రేషన్ చేయడం లేదంటూ రైతుల ఆందోళన

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా



**చిలమత్తూరు క్రైమ్, ఆగస్టు 25, (రిపబ్లిక్ న్యూస్):**

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ చేయడం లేదంటూ శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట చాగలేరు పంచాయతీకి చెందిన పలువురు రైతులు ఆందోళనకు దిగారు. సొంత భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ రెండు వారాలుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తమ భూములకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ ఎందుకు చేయడం లేదనే విషయాన్ని అధికారులు స్పష్టంగా వెల్లడించడం లేదని పేర్కొన్నారు. దీంతో విసిగిపోయిన రైతులు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.

అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గి సామాన్య రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. పత్రాలు సక్రమంగా ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ చేయకుండా రోజులతరబడి సంబంధిత అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుతుండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కారణం ఏదైనా ఉంటే స్పష్టంగా చెప్పాలని, కార్యాలయాల చుట్టూ తిప్పడం ఆపాలని డిమాండ్ చేశారు.రైతుల ఆందోళనతో కొంతసేపు రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం ఏర్పడింది. అయితే ఆందోళన విషయం ముందుగానే తెలియడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి బయటకు వెళ్లినట్లు రైతులు తెలిపారు. తమ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు.

## బాధితుడిని పరామర్శించిన వెంకటేశులు

### రామాంజనేయులు ఆరోగ్య పరిస్థితిపై ఆరా



**అనంతపురం క్రైమ్, ఆగస్టు 25,(రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని విద్యుత్‌నగర్ సర్కిల్‌లోని త్రిపుర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వడ్డెర సంఘం సీనియర్ నాయకుడు, టీడీపీ నాయకుడు సంజీవపురం రామాంజనేయులును వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు పరామర్శించారు.

ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే ఆసుపత్రికి వెళ్లిన ఆయన రామాంజనేయులును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రామాంజనేయులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని వెంకటేశులు ఆకాంక్షించారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సీనియర్ నాయకుడు మల్లెల జయరాం, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, వడ్డెర సంఘం ఉరవకొండ అధ్యక్షుడు సంజీవ రాయుడు, పీట్ల రవి, కిష్ట, ఆదినారాయణ, బ్రహ్మయ్య తదితరులు రామాంజనేయులును పరామర్శించారు.

# కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యం

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభోత్సవాలు







**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 25, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లుమండలం,కొంతలపాడు గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో కర్రెమ్మ గుడి నుంచి ఉప్పలపాడు వెళ్లే రహదారి వరకు నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.
అనంతరం గుట్టపాడు గ్రామంలో రూ.44 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన వాటర్ సంప్, రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.29 లక్షల వ్యయంతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్,మండల అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గోవింద్ రెడ్డి,గుట్టపాడు మోహన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ పాలకొలను సుధాకర్ రెడ్డి,శ్రీ రాములు,మైనారిటీ నాయకులు మహబూబ్ భాష,యన్ కొంతల పాడు గ్రామ నాయకులు చంద్రప్ప,శ్రీను, హరి,మరియు ప్రభుత్వ అధికారులు,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద

## అంగన్ వాడిలకు జ్ఞాన జ్యోతి 120 రోజులు శిక్షణ కార్యక్రమం పూర్తి



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**
అంగన్ వాడిలకు జ్ఞానజ్యోతి 120 మంగళవారం రోజు శిక్షణా కార్యక్రమం లో భాగంగా రెండవ సంవత్సరం మరియు మూడవ సంవత్సరం కు సంబంధించిన శిక్షణా కార్యక్రమం మంగళవారం రోజు ఓర్వకల్లు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్లు లో పూర్తి కావడం జరిగింది.శిక్షణా కార్యక్రమం గురించి మండల విద్యాశాఖాధికారి 1 రాంభూపాల్ రెడ్డి మండల విద్యాశాఖాధికారి 2 ఓంకార్ యాదవ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి ప్రసంగించి శిక్షణలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడి సెంటర్లలో అమలు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఐ్రాలుగా ×జణూ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి సూపర్వైజర్ జరీనా ఉపాధ్యాయులు రామలింగేశ్వర రెడ్డి ,పోలునాయక్ మరియు నాగేంద్ర వ్యవహరించారు.. అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం లో హాజరైనారు.ఈ కార్యక్రమం లో బాల్యారంభ దశ నుంచి పిల్లల సంరక్షణ పోషణ వివిధ ప్రభుత్వ పథకాలు ఆరోగ్యం సమగ్రాభివృద్ధి పాఠశాల సంసిద్ధత మొదలైన అంశాల గురించి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## తాడేపల్లిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన కాటసాని రామభూపాల్ రెడ్డి





**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న అక్రమ కేసులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.అదేవిధంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు మరియు కార్యకర్తలకు అండగా నిలవడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వంటి అంశాలపై కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో కాటసాని రామభూపాల్ రెడ్డి చర్చించారు.

## వినాయక చవితి ఉత్సవ కమిటీతో ప్రత్యేక సమావేశం.

### ఎస్సై సుజన్ కుమార్.



**రైల్వే కోడూరు ఆగస్టు 25 రిపబ్లిక్ న్యూస్.**
: రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు బుధవారం వినాయక చవితి ఉత్సవ కమిటీ తో సమావేశం నిర్వహించనున్నట్లు ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ విలేకరులకు తెలిపారు, ఈ సమావేశం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు, ఓబులవారిపల్లి మండల పరిధిలోని వినాయక సవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాలు, నిమజ్జనం కమిటీ సభ్యులతో ఈ సమావేశం జరుగుతుందన్నారు
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం తీసుకోవాల్సిన అనుమతులు, పండుగ నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, నిమజ్జన కార్యక్రమానికి చేయాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై కమిటీ సభ్యులకు అవగాహన. మరియు సూచనలు ఇవ్వ నున్నట్లు పేర్కొన్నారు.
ఓబులవారిపల్లి మండల పరిధిలోని 22 పంచాయతీలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా బుధవారం ఉదయం 9 గంటలకు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగే సమావేశానికి హాజరు కావాలని సీఐ ఆదేశాల మేరకు సూచించారు. అలాగే సమావేశానికి మీడియా ప్రతినిధులు కూడా హాజరుకావాలని ఎస్సై సుజన్ కుమార్ కోరారు.

# విధి నిర్వహణలో ప్రతిభకు సేవా పతకాలు

## నిబద్ధత, క్రమశిక్షణతో విశిష్ట సేవలందించిన 35 మంది పోలీసులకు గౌరవం





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**
విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందిని సేవా పతకాలతో సత్కరించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో 202526 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'అతి ఉత్కృష్ట', 'ఉత్కృష్ట' సేవా పతకాలను 35 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో విశిష్ట సేవలు అందించిన వారికి సేవా పతకాలు దక్కడం గర్వకారణమన్నారు. అవార్డులు అందుకున్న పోలీసు అధికారులు, సిబ్బంది సేవలను అభినందించారు. పతకాలు పొందిన వారిని మిగతా పోలీసు సిబ్బంది ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**' అతి ఉత్కృష్ట సేవా పతకాలు' అందుకున్న 14 మంది**
పి. ఏసురత్నం డార్ కర్నూలు; యు.ఎం. శ్రీనివాసులు ఏఎస్ఐ–, గూడూరు పీఎస్; టి. నాగభూషణరావు వెల్దుర్తి పీఎస్; ఎం.సి. వెంకటస్వామి, చిప్పగిరి పీఎస్; పి. మోహన్‌రెడ్డి , డార్ కర్నూలు; వి. ఎర్రన్న , ఉలిందకొండ పీఎస్; జి. మహమ్మద్ సిరాజుల్ అమీర్ ఏఆర్పిసి, డార్ కర్నూలు; ఎం.డి. హనీఫ్ కె.నాగలాపురం పీఎస్; బి. వీరారెడ్డి , ఎమ్మిగనూరు ˉశీ ట్రాఫిక్ పీఎస్; వై. హరిచంద్రుడు, కె.నాగలాపురం పీఎస్; పి. సౌందర్‌రాజు , డార్ కర్నూలు; జరదొడ్డి దేవదానం, పత్తికొండ యూనిట్; వన్నాల రఘు, కర్నూలు యూనిట్; పఠాన్ దిదార్ ఖాన్, కర్నూలు యూనిట్.

**' ఉత్కృష్ట సేవా పతకాలు' అందుకున్న 21 మంది**
బి.వి. విక్రమసింహ (ఇన్‌స్పెక్టర్), కర్నూలు 4 టౌన్ పీఎస్; కె. దివాకర్ , ఓర్వకల్లు పీఎస్; కె. రవీంద్ర సింగ్ , ఓర్వకల్లు పీఎస్; బి. శ్రీనివాసులు, సిసిఎస్ కర్నూలు; ఎం. దేవదాసు, ఓర్వకల్లు పీఎస్; కె. హరి ప్రసాద్‌రెడ్డి, ఆదోని 2 టౌన్ పీఎస్; డి.పి. రాజకుల్లాయప్ప, డిటిసి కర్నూలు; పి. రఘునాథ్, హోలహర్వి పీఎస్; కె. కృష్ణకుమార్ , కర్నూలు టౌన్ పీఎస్; ఎం.వి. అనంతరామ్ , కర్నూలు 2 టౌన్ పీఎస్; ఆర్.ఎం. నాగరాజు, ఉలిందకొండ పీఎస్; ఎం. కృష్ణ, కర్నూలు తాలూకా జి. పూర్ణబాయి, మాధవరం పీఎస్; పి. మద్దిలేటి స్వామి, కర్నూలు; బి. విజయభాస్కర్, డార్ కర్నూలు; పి. నాగశేషు, డార్ కర్నూలు; మంగలి తిప్పయ్య, ఆదోని యూనిట్; సింగోటి వెంకటరమణ, కర్నూలు యూనిట్; కెంచుగుండు గోపాల్‌రావు, ఎమ్మిగనూరు యూనిట్; హరిజన రంగస్వామి, పత్తికొండ యూనిట్; బానావత్ రామకృష్ణ నాయక్ , కర్నూలు యూనిట్.
ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 30న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**
ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను, పరీక్షా కేంద్రాల కళాశాలల యాజమాన్యాలను ఆదేశించారు.
కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్.. పరీక్షా కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.
జిల్లాలో కర్నూలు నగరంలో 5, ఆదోని, ఎమ్మిగనూరులో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 7 పరీక్షా కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులను ఉదయం 7 గంటల నుంచి పరీక్షా హాల్లోకి అనుమతిస్తారని, తప్పనిసరిగా ఉదయం 8.30 గంటల్లోపు హాల్లో ఉండాలని సూచించారు. 8.30 గంటల తర్వాత వచ్చే అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని తెలిపారు.
అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు కేటాయించిన గదులు, హాల్‌టికెట్ నంబర్ల వివరాలను స్పష్టంగా కనిపించేలా పెద్ద అక్షరాలతో ఏర్పాటు చేయాలని, గదులకు చేరుకునే మార్గాల్లో సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని కళాశాలల యాజమాన్యాలను ఆదేశించారు.






అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా గాలి, వెలుతురు, తాగునీరు, ఇంటర్నెట్ తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్‌ను ఆదేశించారు. వైద్యుల ఫోన్ నంబర్లను మెడికల్ క్యాంపుల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.
పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షకు రెండు రోజుల ముందుగానే కళాశాలల్లో భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, అభ్యర్థులను నిబంధనల మేరకు తనిఖీ చేసిన అనంతరం పరీక్ష హాల్లోకి అనుమతించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు, జిరాక్స్ కేంద్రాలను మూసివేయడం, అవసరమైన చోట 144 సెక్షన్ అమలు చేయడం ద్వారా ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించేలా పోలీసులు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే పరీక్షా కేంద్రాల వరకు ఆర్టీసీ బస్సులు నడిచేలా ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను కోరాలని సూచించారు.సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, తహసీల్దార్లు వెంకట రమేష్, ఆంజనేయులు, రవికుమార్, ఎలక్ట్రికల్ డీఈ విజయభాస్కర్, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాలల నిర్వాహకులు రామేశ్వర్‌రెడ్డి, రాఘవేంద్ర, నాగేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మిగనూరు తహసీల్దార్ ఫోన్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా టీడీపీ

**మృతిచెందిన కుటుంబాలకు రూ.10 లక్షల బీమా**
**పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**
**మానసకు రూ.7.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు**



**రాప్తాడు సంక్షేమం, ఆగస్టు 25, (రిపబ్లిక్ న్యూస్):**
రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రమాదాల్లో మృతిచెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబాలకు సంబంధించి రూ.10 లక్షల ప్రమాద బీమా పత్రాలను మంగళవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె అందజేశారు.
రాప్తాడు మండలం బండమీదపల్లికి చెందిన అంకె భాస్కరప్ప, అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డికి చెందిన దాసరి రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారు. వీరికి టీడీపీ సభ్యత్వం ఉండటంతో పార్టీ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరైంది. ఈ మేరకు వచ్చిన బీమా పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు కుటుంబ సభ్యులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో సభ్యత్వంతో పాటు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం వల్ల ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఆత్మకూరు మండలం ముట్టాల పంచాయతీ పాపంపల్లికి చెందిన చవ్వా మానసకు రూ.7.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును పరిటాల సునీత అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన మానసకు భారీగా వైద్య ఖర్చులు కావడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.7.50 లక్షలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు.
క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండల టీడీపీ నాయకులతో కలిసి మానసకు చెక్కును అందజేశారు.
ఈ సందర్భంగా మానస ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముందుంటారని అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు ఏదైనా ఆపద వచ్చినప్పుడు వారి



కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో కేవలం రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. మరోవైపు పేదలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సందర్భాల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం!



అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యాయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు.

## పిల్లల ద్వారా తల్లులను లోబరుచుకునే కొత్త రకం జిహాద్ ఇది

### : జనసేన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సంచలన ప్రెస్ మీట్

**బాధిత బాలుడికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**



ప్రశాంతతకు మారుపేరైన కాకినాడ నగరంలో జరిగిన ఒక దారుణ ఘటన యావత్ రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సాదిక్ అనే వ్యక్తి పెట్టిన చిత్రహింసలు, వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్ తట్టుకోలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యకు పాల్పడగా, వారిలో 13 ఏళ్ల బాలుడు రియాన్ష్ మాత్రం అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కళ్లెదుటే తన కుటుంబం మొత్తం జలసమాధి అవుతున్న దృశ్యాన్ని చూసిన ఆ చిన్నారి చెప్పిన వాస్తవాలు గుండెలు పిండేస్తున్నాయి. ఈ ఘటన వెనుక ఉన్న ఘోరమైన కుట్రను, నిందితుడి పైశాచికత్వాన్ని జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మీడియా ముందు ఆ బాలుడితో సహా హాజరై వివరించారు.కాకినాడకు చెందిన ప్రముఖ మానేపల్లి జువెలర్స్ కుటుంబానికి చెందిన జగదీశ్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగిని అయిన ఆయన భార్య, ఆమె తల్లిదండ్రులు.. ఈ నలుగురి మృతికి సాదిక్ అనే వ్యక్తి కారణమని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తీవ్రంగా ఆరోపించారు. వారి కుమారుడైన రియాన్ష్ ప్రాణాలతో బయటపడి అసలు నిజాలను వెల్లడించాడని తెలిపారు. రియాన్ష్ కథనం ప్రకారం, షూటింగ్ కోచ్ అయిన సాదిక్.. మొదట తండ్రి జగదీశ్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్నాడు. ముంబై, కెనడా నుంచి ప్రమాదకర రసాయనాలు తెప్పించి, వాటిని ప్రోటీన్ షేక్‌లలో, ఆహారంలో కలిపి ఇచ్చి నెమ్మదిగా ఆయన్ను అనారోగ్యం పాలు చేసి, చివరికి ప్రాణాలు తీశాడని బాలుడు తెలిపాడు. ఈ విషయాన్ని చనిపోయే ముందు తల్లి రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని ఎంపీ వెల్లడించారు.ఆమె భర్త మరణం తర్వాత, సాదిక్ తన నిజ స్వరూపాన్ని బయటపెట్టాడు. రియాన్ష్ తల్లిని శారీరకంగా, మానసికంగా తీవ్రంగా హింసించడం మొదలుపెట్టాడు. ఆమెను రహస్యంగా వీడియోలు తీసి, వాటితో బ్లాక్‌మెయిల్ చేస్తూ ఆస్తులను తన పేరు మీద రాయించుకున్నాడు.ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "పెహల్గామ్‌లో 26 మందిని చంపిన ఉగ్రవాదుల గురించి దేశం మొత్తం మాట్లాడుకుంది. ఇక్కడ ఒక్కడే నలుగురిని చంపాడు. వాళ్లకంటే పెద్ద టెర్రరిస్ట్ వీడు. ఇలాంటి వాడిని ఉరితీయాలి" అని ఉద్వేగంగా అన్నారు. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని, నిందితుడి వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను, ఢిల్లీ సంబంధాలను, అతని ద్వారా మోసపోయిన ఇతర బాధితుల వివరాలను వెలికితీయాలని కోరారు. ఇది సాధారణ ఘటన కాదని, పిల్లల ద్వారా కుటుంబాల్లోకి ప్రవేశించి, తల్లులను లోబరుచుకుని, బ్లాక్‌మెయిల్ చేసి మత మార్పిడులకు పాల్పడే ఒక "కొత్త రకం లవ్ జిహాద్" అని ఆయన అభివర్ణించారు.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

**జనగణనలో కులగణన విధానం సరిగా లేదు**

**ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు**

**ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు.

మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

**ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ**

**ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు**

**చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల**

**వాషింగ్టన్,ఆగస్టు 25:** ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకు ంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు.

ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# పోరాట పాఠం



కొన్ని మరణాలు కన్నీళ్లను మాత్రమే మిగల్చవు... ఒక ఉద్యమాన్నే విషాదంలో ముంచుతాయి. కొన్ని వీడ్కోళు ఒక వ్యక్తిని మాత్రమే మనకు దూరం చేయవు... ఒక తరం పోరాట అనుభవాన్ని, ఒక నిబద్ధతను, ఒక సైద్ధాంతిక జీవనాన్ని మన కండ్లముందు నిలబెడతాయి. సారంపల్లి మల్లారెడ్డి మరణం అలాంటి విషాదమే. సీపీఐ(ఎం) సీనియర్ నేతగా, రైతాంగ ఉద్యమ నాయకుడిగా, ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడిగా మల్లారెడ్డి పేరు తెలంగాణ రాజకీయ, సామాజిక చరిత్రలో చెరగని ముద్ర. తొమ్మిది దశాబ్దాల జీవితం ఆయనకు వయసును మాత్రమే ఇవ్వలేదు. అనుభవాన్ని ఇచ్చింది. పోరాటాన్ని నేర్పింది. ప్రజల కన్నీళ్లను తన కన్నీళ్లుగా భావించే హృదయాన్ని ఇచ్చింది. ముఖ్యంగా... ఎర్రజెండాను ఒక రాజకీయ గుర్తుగా కాకుండా, పేదల ఆశగా, రైతుల భరోసాగా, శ్రమజీవుల పోరాట ఆయుధంగా భావించిన వ్యక్తిత్వాన్ని ఇచ్చింది.1939 ఆగస్టు 25న జన్మించిన సారంపల్లి మల్లారెడ్డి తొమ్మిది దశాబ్దాల జీవితాన్ని తనకోసం కాదు... రైతు, కూలీ, పేదల హక్కుల కోసం అంకితం చేశారు. తిమ్మంపేటలో సామాజిక అసమానతలు, దోపిడీని కళ్లారా చూసిన ఆయన కుటుంబం కమ్యూనిస్టు భావజాలం వైపు అడుగులు వేసింది. అధికార వర్గాల ప్రతిఘటన, తప్పుడు కేసులు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఆ అడ్డంకులే ఆయనలో పోరాట స్ఫూర్తిని మరింత పదును పెట్టాయి. కమ్యూనిస్టు ఉద్యమం కోసం అంకితమైన ఆయన జీవితం ఒక వ్యక్తి కథ కాదు... తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో ఒక చెరగని అధ్యాయం.కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు, నిర్బంధాలు ఎదురైనా తిమ్మంపేట ఎర్రజెండా కింద నిలిచింది. ఆ పోరాటానికి మల్లారెడ్డి వంటి నిబద్ధత కలిగిన కార్యకర్తలే వెన్నెముక. 1971ఆగస్టు 6న తిమ్మంపేటపై 200 మందితో కాంగ్రెస్ నాయకులు దాడికి దిగిన వేళ, రాజిరెడ్డి, చంద్రారెడ్డి తదితరుల నాయకత్వంలో కమ్యూనిస్టు కార్యకర్తలు ధైర్యంగా ప్రతిఘటించారు. అప్పట్లో పోలీస్ పటేల్‌గా ఉన్న మల్లారెడ్డి అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించి కార్యకర్తలకు అండగా నిలిచారు. దీంతో మల్లారెడ్డిని పోలీసుపటేల్ పదవి నుంచి సస్పెండ్ చేసి, 72 మందిపై కేసులు పెట్టి సెంట్రల్ జైలుకు పంపారు. ఈ నిర్బంధవార్త తెలుసుకున్న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఎ.కె. గోపాలన్ తిమ్మంపేటకు చేరుకుని బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. అదే రోజు నర్సంపేటలో 20 వేల మందితో జరిగిన మహాసభ ఉద్యమానికి అఖండ ప్రజా మద్దతును చాటింది. ఆ పోరాట స్ఫూర్తే మల్లారెడ్డిని మరింత దృఢమైన ప్రజా ఉద్యమ నాయకుడిగా తీర్చిదిద్దింది.1973లో సీపీఐ(ఎం) పూర్తికాల కార్యకర్తగా మారిన మల్లారెడ్డి, తిమ్మంపేట అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించారు. తిమ్మంపేటలో 42 ఏండ్ల ఎర్రజెండా ప్రజా పాలన ఒక చరిత్ర. పంచాయతీ, సింగిల్‌విండోలను ప్రజా ఉద్యమ స్ఫూర్తితో నడిపారు. సర్పంచ్‌గా సారంపల్లి మల్లారెడ్డి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. పాఠశాల, పంచాయతీ భవనం, తాగునీరు, విద్యుద్దీకరణతో పాటు పేదలకు భూమి కోసం పోరాడారు. 1972లో ఆయన నేతృత్వంలో విద్యుద్దీకరణ కోసం ప్రజలే శ్రమదానం చేసి తమ గ్రామానికి వెలుగులు తెచ్చుకున్నారు. భూమిలేని పేదల కోసం 1967లో 110 ఎకరాల భూమిని సాధించి, అనంతరం పట్టాలు ఇప్పించారు. తిమ్మం పేటకు రోడ్లు, భవనాలు మాత్రమే కాదు... ప్రజలకు తమ హక్కుల కోసం పోరాడే ధైర్యాన్ని కూడా ఇచ్చింది ఈ ఉద్యమమే. సీపీఐ(ఎం) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్‌గా, సీనియర్ నేతగా జీవితాంతం ప్రజా ఉద్యమానికే అంకితమయ్యారు.రైతు సంఘం నిర్మాణంలో సారంపల్లి మల్లారెడ్డి కీలక పాత్ర పోషించారు. డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నుంచి అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడి వరకు ఆయన ఎదిగిన ప్రస్థానం తెలంగాణ రైతాంగం ఆయనపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక. రైతు సమస్యను కేవలం పంట సమస్యగా కాకుండా భూమి, నీరు, రుణాలు, గిట్టుబాటు ధరలు, వ్యవసాయ విధానాల వంటి విస్తృత అంశాలతో ఆయన చూశారు. అందుకే ఆయన కలం కూడా రైతాంగ పోరాటానికి ఆయుధమైంది.

## మైతపూర్ లో మురికి కాలువల నిర్మాణం ను పాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించిన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్



**రాయికల్ మండలం ఆగస్టు,25( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండల మహితాపూర్ గ్రామ పంచాయతీ మూడవ వార్డు లో నిర్వహించిన మురికి కాలువ ను గ్రామ పంచాయతీ పాలకవర్గం తో కలిసి గ్రామసర్పంచ్ తలారి నాగమణి రాజేష్ పరిశీలించారు. గ్రామంలో దోమల నివారణకు మురికి కాలువల పైన బ్లీచింగ్ పౌడర్ వేసి మరియు త్రాగు నీటి బావుల లో క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు.తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ తెలిపారు గతంలో బుడగజంగల కాలనీలో సిమెంట్ రోడ్డు మరియు గ్రామంలో మహిళా సంఘం భవనం కొరకు నిధులు మంజూరు చేశారని తెలిపారు గ్రామంలో ఇంకను అర్హులైన వారందరూ చేయూత పెన్షన్ పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచి దొంగప్రణయ్ రెడ్డి వార్డు సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ తోగిటి నవీన్.బుస గంగా మల్లయ్య బూపెల్లి పరమేశ్వర్ కుర్మ దివాకర్ కొల్ల ప్రమీల నారాయణ సద్ది సంగీత లక్ష్మణ్ బొమ్మన లక్ష్మి బాబు లింగంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట పి నరసయ్య సార్ మరణించగా అతని మృతి పట్ల పలువురు సంతాపం



**రాయికల్ మండలం ఆగస్టు 25( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట వాసవిలు వాసవీలు వాస్తవ్యులు పి నరసయ్య సార్ ఈరోజు మరణించారు ఇతను రాయికల్లో చాలా రోజులు ఉపాధ్యాయ వృత్తి చేశారు ఇతని మరణం పట్ల సానుభూతి తెలిపిన రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి రాయికల్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్, గట్టు వెంకట నర్సయ్య, లక్ష్మీనరసయ్య, రాజనర్సయ్య, కడకుశీట్ల గంగాధర్, వెంకటరమణ మెడికల్ అధినేతలు బుడికె గంగన్న,రాజశేఖర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషిర్ రిటైర్ ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు, రంగారావు,మదన్ మోహన్ రావు, చెరుకు మహేశ్వర్ శర్మ, గట్టు రమేష్ నర్సయ్య రాయికల్ మాజీ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, నాగెల్లి గంగారం, దుగ్యాల విద్యాసాగర్ రావు, దుగ్యాల రాజేశ్వరరావు, కొత్తకోశీడ రవి, రాజు, జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి సౌదీ అరేబియా రియాద్ సాట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ సంతాపం తెలిపారు

## జగత్ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ( రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి: తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జగత్ కృష్ణ అలియాస్ లడ్డు జన్మదిన వేడుకలను సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు.
టి వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జగత్ కృష్ణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా తదితరులు పాల్గొని జగత్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగత్ కృష్ణ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టి వై జె ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేస్తామని అన్నారు.

## అందోల్ జోగిపేట మున్సిపల్ కమాన్ (ఆర్చి) దగ్గర వనమహోత్సవం





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 25 ( రిపబ్లిక్ న్యూస్)**
సందర్భంగా ఈరోజు 50+50=100 ఫీట్స్ ప్రక్కన అందమైన చెట్లను నాటడం జరిగింది ఈ అందమైన చెట్లను నాటడం వల్ల వచ్చే ప్రజలకు పర్యాటకులకు ఆందోల్ జోగిపేట మున్సిపల్ అందంగా కనిపియాలని అనేదే మా మున్సిపల్ ప్రజా ప్రతినిధులు అధికారులు కోరుకునేది కాబట్టి ఈరోజు ఆందోల్ జోగిపేట మున్సిపల్ గౌరవ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి గారు అలాగే వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) గారు అలాగే మున్సిపల్ కమీషనర్ తిరుపతి గారు టీపీవో గారు తోటి కౌన్సిలర్లు అలాగే మాజీ కౌన్సిలర్లు అలాగే పెద్దలు మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి గారు పెద్దలు మాజీ మార్కెట్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి గారు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య గారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రివర్యులు పర్సనల్ పిఏ హనుమాన్లు గారు ఆర్ ఆర్ అండ్ బి డీఈ రవీందర్ సార్ గారు అలాగే మున్సిపల్ అధికారులు అనధికారులు నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ మండలం ఆగస్టు 25 ( రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్ విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూమ్ మౌలిక సదుపాయాలు కల్పన కోసం గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శన సందర్భం గా ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని అట్టి ప్రతిపాదనలకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇవ్వాలని కోరడం జరిగింది.200 కోట్ల తో మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ పనులు త్వరగా పూర్తి చేయాలని,జగిత్యాల లో స్పోర్ట్స్ అభివృద్ధికి హెచ్సిఏ ఆధ్వర్యం లో అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ కు స్థలం కేటాయించాలని కోరగా క్యాబినెట్ ఆమోదం తో మంజూరు చేస్తామని తెలిపారు అని ,యావర్ రోడ్డు విస్తరణ కూడా చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించినందుకు జగిత్యాల ప్రజల పక్షాన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలపడం జరిగింది

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.

**పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి.**

**మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు. -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ( రిపబ్లిక్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.వన మహోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళా మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో డీఎఫ్ఓ జో.జి , డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి తో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో వన మహోత్సవం కింద 31 లక్షల 95 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు .19 లక్షల 43వేల 654 మొక్కలు నాటి .60.83 %.శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.
భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థినిలు అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు**







**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.
మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట్ పరీక్ష నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు సులభమైన ప్రయాణాలు, వసతి, స్మార్ట్ పాస్లు ఇతర సౌకర్యాలు కల్పించి 27 గుర్తించిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ 47 వ వార్డులో మురికి నిరు చేరుతున్న పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది - జనసేన పార్టీ ఆరోపణ



**రాయికల్ మండలం ఆగస్టు,25 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణం జిల్లా కేంద్రమైన పట్టణములో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల 47వ వార్డులు ఇళ్లలోకి నీరు చేరుతుందని జనసేన పార్టీ కార్యకర్తలు ఆరోపించారు ఈ వార్డులో కౌన్సిలర్ ఉన్నా కానీ పట్టించుకోవడంలేదని మున్సిపల్ అధికారులు ఉన్నారే తప్ప సిబ్బంది కూడా రావడంలేదని, జనసేన కార్యకర్తలు ఆరోపిస్తున్నారు
జనసేన కార్యకర్తలే అక్కడ వుశీడి ఇళ్లలోకి మురికి నీరు వస్తుందని వారు, ఇంట్లో చేరాయి వాటిని జనసేన కార్యకర్తలే శుభ్రం చేస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా మునిసిపల్ సిబ్బంది కౌన్సిలర్ వచ్చి పర్యవేక్షించాలని జనసేన కార్యకర్తలు కోరారు
ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు రాజేశ్వరి, పావాని,పుష్పలత,జమున, మాధ ప్రత్యూష పాల్గొన్నారు




# మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం







**రిపబ్లిక్ ప్రతినిధి, ఆగస్టు 25, ఉమ్మడి అనంతపురం**
విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం బళ్లారిలోని జిందాల్ విజయ్నగర్ ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. ఆయనకు కర్ణాటక మంత్రి నాగేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉమర్తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

**మంత్రి నారా లోకేష్ కు భారీ గజమాలతో సత్కారం**

అనంతరం మంత్రి లోకేష్ బళ్లారి మండలం హలకుందిలోని సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును సందర్శించనున్నారు. తర్వాత అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామంలో సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇదే సందర్భంగా సుజ్లాన్ సంస్థకు చెందిన ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్లను మంత్రి ప్రారంభించనున్నారు. అనంతపురం జిల్లాలో సుమారు రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల సామర్థ్యంతో పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.కాగా, బళ్లారి మండలం కుడితినిలో మంత్రి నారా లోకేష్కు స్థానిక తెలుగు ప్రజలు, యువత, టీడీపీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఆయనను సత్కరించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి యువత సంబరాలు నిర్వహించారు. మంత్రి లోకేష్ పర్యటన నేపథ్యంలో బళ్లారి, రాయదుర్గం ప్రాంతాల్లో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.











# ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలి

**"మిలాద్ ఉన్ నబీ " శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి, ఆగస్టు25( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సంతోషం, ఆరోగ్యం, సౌభాగ్యం నిండాలని కోరుకుంటూ అందరికీ మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలను మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ముస్లిం సమాజంలో ఎంతో పవిత్రంగా భావించే పండుగల్లో మిలాద్ ఉన్ నబీ ఒకటని మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని స్మరించుకుంటూ ఈ రోజును భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రవక్త మహమ్మద్ జీవితాన్ని, బోధనలను పాటిస్తూ, ఆదర్శంగా నిలవాలని అన్నారు.నిజాయితీ, దయ, క్షమ, ప్రేమ, సహనం, ఇతరులకు సహాయం చేయడం వంటి విలువలకు ప్రవక్త ఇచ్చిన ప్రాధాన్యతను ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు మంత్రి ఫరూక్ తెలిపారు.



# మంత్రికి ఘన స్వాగతం

**మంత్రాలయం ఔట్‌రీచ్ కార్యక్రమానికి హాజరైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**
మంత్రాలయం మండల కేంద్రంలో నిర్వహించనున్న మంత్రుల ఔట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక ఎస్వీ రీజెన్సీకి చేరుకున్న మంత్రిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రాలయం ఔట్‌రీచ్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రజలకు అందించాల్సిన సేవలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఔట్‌రీచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# మద్యం సేవించి న్యూసెన్స్‌కు పాల్పడిన ముగ్గురికి ఏడు రోజుల జైలు శిక్ష

**నంద్యాల క్రైం, ఆగస్టు 25, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్‌కు పాల్పడుతున్న వారిపై నంద్యాల 3 టౌన్ పోలీసులు మంగళవారం కఠిన చర్యలు చేపట్టారు. 2026 ఆగస్టు 24వ తేదీన నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో నంద్యాల టౌన్‌కు చెందిన రామకృష్ణ, విజయ్, మరో వ్యక్తి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ, న్యూసెన్స్‌కు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని, వారిపై చట్టపరమైన కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులను 2026 ఆగస్టు 25వ తేదీన నంద్యాల జె.ఎస్.సి.ఏం కోర్టులో హాజరుపరచగా, కోర్టు విచారణ అనంతరం ముగ్గురికీ ఒక్కొక్కరికి ఏడు రోజుల జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా నంద్యాల టౌన్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, నంద్యాల టౌన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్‌కు పాల్పడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ప్రజాశాంతి, భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై నంద్యాల 3 టౌన్ పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



# శ్రీ గురు రాఘవేంద్ర స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు.

**..రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం.. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు.**

**కర్నూలు, (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**
మంత్రాలయంలోని ప్రసిద్ధ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి. వి జయ నాగేశ్వర రెడ్డి, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టి.డి.పి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, జోన్ -5 ఇంచార్జి శ్రీనివాస రెడ్డి మంగళవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.



ఈ సందర్భంగా మంత్రులు శ్రీ గురు రాఘవేంద్ర స్వామివారి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామివారు మంత్రులకు శేషవస్త్రం కప్పి, ఫలమంత్రాక్షితలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంత్రుల మఠం దర్శనానికి ముందుగా మంచాలమ్మ గ్రామదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, జిల్లా అభివృద్ధి, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు.

# రాయలసీమ జోనల్ తైక్వాండో విజేతలకు పతకాలు

**. పతకాలు సాధించిన విజేతలను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ**

**. తైక్వాండో కోచ్ లు సర్దార్, బాలకృష్ణ, షానవాజ్ శిక్షణలో విజయాలు సాధించిన క్రీడాకారులు**

**. భవిష్యత్తు లో మరిన్ని విజయాలకు నిరంతర సాధన అవసరం: డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్) :**
ఉమ్మడి కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత శని, ఆదివారాలలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి చంద్రమౌళి పర్యవేక్షణలో నిర్వహించిన రాయలసీమ జోనల్ స్థాయి తైక్వాండో పోటీలలో విజయం సాధించిన నంద్యాల పట్టణ క్రీడాకారులను మంగళవారం లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఉమ్మడి కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ జిల్లా పి.ఆర్.ఓ. సుధాకర్ రెడ్డి అభినందించారు. నంద్యాల పట్టణంలో సర్దార్, బాలకృష్ణ,షానవాజ్ మాస్టర్లు శిక్షణ ఇచ్చిన వివిధ పాఠశాలలు,కళాశాలలకు చెందిన తైక్వాండో క్రీడాకారులు పలువురు విజేతలుగా నిలిచారు. సర్దార్,షానవాజ్ మాస్టర్లు శిక్షణ ఇచ్చిన క్రీడాకారులు 4 బంగారు పతకాలు,8 రజత పతకాలు,5 కాంస్య పతకాలు సాధించగా, బాలకృష్ణ మాస్టర్ శిక్షణ ఇచ్చిన క్రీడాకారులు 5 బంగారు పతకాలు,3 రజత పతకాలు,3 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చిన మాస్టర్లు సర్దార్, బాలకృష్ణ, షానవాజ్ లకు డాక్టర్ రవి కృష్ణ అభినందనలు తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ క్రీడలలో విజయం సాధించినవారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి క్రమశిక్షణ, అంకితభావంతో కూడిన నిరంతర సాధన మాత్రమే ఏకైక మార్గం అన్నారు.బాలికలకు తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇప్పించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ జిల్లా పి. ఆర్.ఓ. సుధాకర్ రెడ్డి, కోచ్ లు బాలకృష్ణ, షానవాజ్, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు:** సఖియా, ఈశ్వర చారి,మేఘన,సారిక, నాగరామ చరణ్,ప్రణతి సాయి,నవనీత్,సుకుమార్ శామ్యూల్,మోక్షిత.

**రజత పతకాలు సాధించిన విజేతలు:**
తనుజ,సహారా,మధురిక్ రెడ్డి, మధుసూదన్,మౌనీశ్వర్, సాక్షి,సౌమ్య,రాణి,ధార్మిక్ సాయి,సాయి వర్ధిని,భవ్య శ్రీ.

**కాంస్య పతకాలు సాధించిన విజేతలు:**
హేమ సాయి,అఫ్రాన్,సమీరా, నిక్షిత్,అష్రాఫ్,ఆదిత్య, సుశాంక్,తమన్.

# గణేశ్ ఉత్సవాలు, దసరా, స్థానిక ఎన్నికల వేళ పటిష్ట భద్రత

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి..**

**ప్రాపర్టీ నేరాల ఛేదనకు వేగం పెంచాలి**

**ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపడుతూ నేర నియంత్రణే లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. రానున్న గణేశ్ ఉత్సవాలు, దసరా పండుగ, దేవరగట్టు బన్నీ ఉత్సవం, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పీ నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, ఎన్నికల భద్రత, ప్రాపర్టీ నేరాల ఛేదన తదితర అంశాలపై సమీక్షించారు.
పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ గ్రామాలను ముందుగానే గుర్తించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా సంఘటన లేదా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

**ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతం**
స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి అవసరమైన ప్రాంతాల్లో పూచీకత్తుతో ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం నిబంధనల ప్రకారం జిల్లాలోని ఆయుధాలను నిర్దేశిత గడువులోపు డిపాజిట్ చేయించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి**
పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, ముఖ్యంగా మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ నేరాల దర్యాప్తును పకడ్బందీగా పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. ఫింగర్‌ప్రింట్, క్లూస్ టీమ్‌ల సహకారంతో ప్రాపర్టీ నేరాలను త్వరితగతిన ఛేదించి చోరీ సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు.
అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని సూచించారు.

**అక్రమ బాణసంచాపై తనిఖీలు**
గణేశ్ ఉత్సవాలు, దసరా పండుగల నేపథ్యంలో అనధికారికంగా బాణసంచా నిల్వ చేసే గోదాములు, దుకాణాలను తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా నిల్వ చేసినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.
అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు.
ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు వెంకట్రామయ్య, వెంకటరమణ, దుర్గాప్రసాద్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ యోజనతో ప్రతి కుటుంబానికి ప్రయోజనం

**నాణ్యతలో రాజీ వద్దు.. కనీసం 20 ఏళ్ల పాటు మన్నికగా ఉండాలి**

**రాచుమర్రిలో సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)**
పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా సౌర విద్యుత్‌ను వినియోగించుకుని ప్రతి కుటుంబం విద్యుత్ ఖర్చును తగ్గించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు.
మంత్రాలయం మండలం రాచుమర్రి గ్రామంలో పీఎం సూర్య ఘర్ యోజన కింద లబ్ధిదారుడు అజయ్ కుమార్ ఏర్పాటు చేసుకున్న సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు, పనితీరు, సామర్థ్యం, లబ్ధిదారుడికి కలుగుతున్న ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ తదితర అంశాలను అధికారులు, లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. రాచుమర్రిలో ఏర్పాటు చేసిన ప్లాంట్ 2 కిలోవాట్ల సామర్థ్యంతో ఉందని అధికారులు వివరించారు.
సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటులో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సోలార్ ప్యానెళ్లు, ఇన్వర్టర్లు, ఇతర పరికరాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన ప్లాంట్లు కనీసం 20 సంవత్సరాల పాటు సమర్థవంతంగా పనిచేసేలా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.
పీఎం సూర్య ఘర్ యోజన ప్రధాన ఉద్దేశం ప్రతి కుటుంబానికి సౌర విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడం, విద్యుత్ ఖర్చును తగ్గించడం, స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడమేనని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు పథకం కింద 60 శాతం వరకు సబ్సిడీ అందుతున్నట్లు అధికారులు వివరించారు.
ఏపీఎస్పీడీసీఎల్ ద్వారా లబ్ధిదారులకు సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం, సహాయక సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లబ్ధిదారులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు.
ప్రజలు పీఎం సూర్య ఘర్ యోజనను సద్వినియోగం చేసుకుని సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచుకోవాలని, తద్వారా విద్యుత్ పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సహకరించాలని మంత్రులు కోరారు.



ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆదోని ఆర్డీవో అరుణ దేవి, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రదీప్ కుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసి కృష్ణమ్మ, జోన్5 ఇన్‌చార్జి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com